రాగం :

తాళం :

రచన :

సంగీతం :

గానం :

# 146. ప్రత్యూషం

ప॥ తూరుపు అమ్మకు ప్రత్యూషంలో ప్రసవం జరిగింది

వెలుగు ముద్దకొక ముద్దుపట్టిగా జన్మను ఇచ్చింది

ఈ శుభవార్తను చాటించాలని ఒక పిట్ట ముందుగా ఎగిరింది ॥తూరుపు॥

చ॥1 గగన భామిని సవరిస్తున్నది - మంగళకరమౌ గ్రీవం

రాగరంజనకు కలిసొస్తున్నది - భూపాలం తొలిరావం ॥తూరుపు॥

చ॥2 ఊరూ వాడా నిద్దుర కన్నులు - అప్పుడే దిగ్గున తెరచింది

వేకువ సవ్వడి నేపథ్యంలో - చలనచిత్రమే పూసింది ॥తూరుపు॥

చ॥3 గలగలమంటే పంటకాలువ - పూలనవ్వులకు ఏమి తక్కువ

కోవెల పలికిన వేదమంత్రము - మేదిని మోమున సుప్రభాతము ॥తూరుపు॥